సాక్షి 24|7
తూర్పుగోదావరి
మంగళవారం 13-8-2019
EAST GODAVARI
గరిష్ఠం 32.0 / కనిష్ఠం 27.0

## విద్యాశాఖమంత్రి పర్యటన వాయిదా

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): రాష్ట్ర విద్యాశాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ జేఎన్‌టీయూకే పర్యటన వాయిదా వేసినట్టు వీసీ రామలింగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జరగాల్సిన ఈ పర్యటన బుధవారానికి వాయిదా పడినట్టు పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం వర్సిటీకి వస్తారని, తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వివిధ భవనాలు ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం అధ్యాపకేతర సిబ్బందితో సమీక్ష ఉంటుందని తెలియజేశారు.

తూర్పు గోదావరి
వార్త



మంగళవారం, 13 ఆగస్టు, 2019
8 పేజీలు

## 14న విద్యాశాఖామంత్రి జేఎన్‌టీయూకే పర్యటన

కాకినాడ సిటీ, ఆగస్టు 12, ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖామంత్రి ఆదిమూలపు సురేష్ బుధవారం జేఎన్‌టీయూకేలో పర్యటిస్తున్నట్టు వర్సిటీ ఉపకులపతి ఎం.రామలింగరాజు తెలిపారు. వర్సిటీలోని దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మంత్రి సురేష్ పూలమాలతో నివాళులర్పిస్తారన్నారు. అనంతరం హాస్టల్ భవనాలైన నివేదిత, నాగావళి, నటరాజ వసతిగృహాల్లో మొదటి, రెండో అంతస్తులతోపాటు ఇన్నోవేషన్ రీసెర్చిసెంటర్ లాబ్‌ను, ఎగ్జామినేషన్ విభాగంలోని రెండో అంతస్తు ప్రారంభిస్తారన్నారు. అనంతరం సెనేట్‌హాల్లో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో సమీక్షిస్తారన్నారు.